జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



## భద్రాద్రి కొత్తగూడెం

ఆదివారం | 25 | మే | 2025 ◆ పేజీలు : 5

## తలసేమియా, సికిల్ సెల్ అనీమియా బాధితుల సంక్షేమం కోసం రక్తదాన శిబిరాలు క్రమం తప్పకుండా నిర్వహిస్తాం

- జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ వి. శివ నాయక్, ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్



**భద్రాచలం, మే 24 (ప్రజాజ్యోతి):** భద్రాచలం పట్టణంలోని కూనవరం రోడ్డులో ఉన్న ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీలో శనివారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో తలసేమియా, సికిల్ సెల్ అనీమియా బాధితుల కోసం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని భద్రాచలం ఫస్ట్ క్లాస్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ వి. శివ నాయక్ , అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ విక్రాంత్ కుమార్ సింగ్ లు సంయుక్తంగా ప్రారంభించారు. అనంతరం వి. శివ నాయక్ ,విక్రాంత్ కుమార్ సింగ్ లు

మిగతా 2 లో...





## నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యం

- ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు ప్రైవేటు కంపెనీల సహకారంతో ఉద్యోగాల కల్పన
- సింగరేణి సహకారంతో మరిన్ని జాబ్ మేళాలు
- దొరికిన అవకాశాన్ని అవకాశాల కోసం ప్రయత్నించాలి
- వైరాలో జాబ్ మేళా ప్రారంభోత్సవ సభలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి
- జాబ్ మేళాకు విశేష స్పందన: వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్
- సింగరేణి ప్రాంతాల్లోని 14 నియోజకవర్గాల్లో జాబ్ మేళాల నిర్వహణకు సంసిద్ధం: సీఎండీ ఎన్. బలరామ్

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** తెలంగాణ యువత తమకు ఉద్యోగ ఉపాధి అవకాశం కోసం ప్రత్యేక రాష్ట్రాన్ని పోరాడి సాధించుకున్నారని, వారి కలలు నిజం చేస్తూ ప్రతి ఒక్కరికి ప్రభుత్వ లేదా ప్రైవేటు సంస్థల్లో ఉద్యోగ ఉపాధి అవకాశాల కల్పించడమే లక్ష్యంగా తమ ప్రజా ప్రభుత్వం పని చేస్తోందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. వైరా పట్టణంలో సింగరేణి సహకారంతో శనివారం ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళాను ఆయన ప్రారంభించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రభుత్వ పరంగా ఇప్పటికే 56 వేల ఉద్యోగాలు కల్పించామని, మరో 30 వేల ఉద్యోగాలను కల్పించబోతున్నామన్నారు. రాజీవ్ యువ వికాసం పేరుతో రూ. 9 వేల కోట్లతో జూన్ 2న నిరుద్యోగ యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు కల్పించే కార్యక్రమాన్ని ప్రారంభించబోతున్నామన్నారు. ప్రతి నియోజకవర్గంలో నిరుద్యోగ యువతీ, యువకులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం

మిగతా 2 లో...



## భారీగా నిషేధిత గంజాయి పట్టివేత..

- 698 కేజీలు స్వాధీనం అక్రమ రవాణా చేస్తున్న ముఠా అరెస్టు
- మూడు కోట్ల 49 లక్షల రూపాయల విలువ చేసే గంజాయి స్వాధీనం
- చాకచక్యంగా పట్టుకున్న పోలీసు అధికారులు

**టేకులపల్లి, మే24, ప్రజాజ్యోతి :** ప్రభుత్వ నిషేధిత గంజాయిని టేకులపల్లి పోలీసులు, సిసిఎస్ పోలీసులు సంయుక్తంగా ఆధ్వర్యంలో పట్టుకున్నట్లు ఎస్సై ఏ.రాజేందర్ తెలిపారు. పోలీస్లు తెలిపిన ముత్యాలంపాడు క్రాస్ రోడ్ గ్రామ సమీపాన మినిస్ట్రీ చర్చ్ వద్ద టేకులపల్లి ఎస్సై రాజేందర్ వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా హెచ్ ఆర్ 05కె 6032, గల నెంబర్ కారు ఎస్కార్ట్ గా వస్తు హెచ్ఆర్ 63ఈ 7315 అను నెంబర్ గల ఐచర్ వాహనం వాహనాలను ఆపి తనిఖీ చేస్తుండగా పొంతన లేని సమాధానం చెప్పడంతో అను మానం వచ్చి ఐచర్ లో తనిఖీ చేయగా అందులో

మిగతా 2 లో...

### కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆలోచనలో నుంచి

## మరో మార్గదర్శకం బయోచార్

- జిల్లాలో బయోచార్ తో ముందుకు వెళ్లాలని ఆకాంక్ష
- తక్కువ ఆక్సిజన్ (గాలి) తో ఎండిపోయిన మొక్కలు, పనికిరాని చెట్ల కొమ్మలను కాల్చడం ద్వారా ఏర్పడే శాశ్వత కార్బన్ నిల్వతో కూడిన బొగ్గే బయోచార్
- కలెక్టర్ జితేష్ వి. పాటిల్



**కొత్తగూడెం కలెక్టరేట్, మే 24, ప్రజా జ్యోతి:** ప్రకృతి వ్యవసాయం ,పర్యావరణ పరిరక్షణకు తోడ్పడేలా బయోచార్ తయారీకి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ప్రాధాన్యత ఇస్తున్నారు. ఈ దిశగా ఆయన కలెక్టరేట్ క్యాంప్ కార్యాలయం పక్కనే స్వయంగా మొట్టమొదటి

మిగతా 2 లో...

## పచ్చి రొట్ట విత్తనాలు పంపిణీ

- సబ్సిడీ విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి
- సొసైటీకి నాలుగు గంటల భూమి పత్రాలు అందజేత.



**టేకులపల్లి, మే24, ప్రజాజ్యోతి:** పచ్చి రొట్ట వల్ల నేల భూమి సారవంతంగా తయారవుతుందని రైతులకు ఎమ్మెల్యే కోరం కనకయ్య తెలిపారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ లక్కినేని సురేందర్ రావు ఆధ్వర్యంలో శనివారం పచ్చి రొట్ట విత్తనాలను పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే కోరం కనకయ్య హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సబ్సిడీ విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి అని వారు తెలుపుతూ, పచ్చిరొట్టె ఎరువును అందించే పచ్చిరొట్ట పైర్ల పెంపకం, వినియోగం చాలా సులభమే కాకుండా తక్కువ ఖర్చుతో భూమికి ఎక్కువ పోషకాలను అందిస్తుంది. జనుము, జీలుగ, పెసర, పిల్లి పెసర, అలసంద

మిగతా 2 లో...

## తలసేమియా, సికిల్ సెల్ అనీమియా బాధితుల సంక్షేమం కోసం రక్తదాన శిబిరాలు క్రమం తప్పకుండా నిర్వహిస్తాం



(మొదటి పేజీ తరువాయి...)

ఇద్దరూ ఈ శిబిరంలో రక్తదానం చేశారు. వారిని రెడ్ క్రాస్ సభ్యులు, న్యాయవాదులు అభినందించారు.ఈ సందర్భంగా వి. శివ నాయక్ మాట్లాడుతూ, భద్రాచలం డివిజన్ లో తలసేమియా, సికిల్ సెల్ అనీమియా వ్యాధులు ఎక్కువగా ఉన్నాయని తెలిసి ఈ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జ్యుడీషియల్ డిపార్ట్ మెంట్ ముమ్ముందు కూడా క్రమ పద్ధతిలో రక్తదాన శిబిరాలు నిర్వహించడానికి తోడ్పడుతుందని ఆయన పేర్కొన్నారు. అనంతరం విక్రాంత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ, తలసేమియా, సికిల్ సెల్ అనీమియా వ్యాధులు పుట్టుకతోనే వస్తాయని, రోగులకు ప్రతి 30 రోజులకు ఒకసారి రక్తం ఎక్కించాల్సి వస్తుందని తెలిపారు. ఒకరు రక్తదానం చేస్తే ముగ్గురి ప్రాణాలను కాపాడే అవకాశం ఉంటుందని, భవిష్యత్తులో కూడా రెగ్యులర్ గా రక్తదాన శిబిరాలు నిర్వహిస్తామని, ఇందుకు పోలీస్ డిపార్ట్ మెంట్ సహకరిస్తుందని పేర్కొన్నారు. యువత, పట్టణ ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొనాలని ఆయన కోరారు. ఏజెన్సీ ప్రాంతంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అందిస్తున్న సేవలు అభినందనీయమని ఆయన అన్నారు.ఈ సందర్భంగా ఐఆర్ సీఎస్ జిల్లా కోఆర్డినేటర్ డా. ఎస్.ఎల్. కాంతారావు మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్ శ్రీ జితేష్ వి. పాటిల్ తలసేమియా, సికిల్ సెల్ అనీమియా వ్యాధిగ్రస్తులకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ సెంటర్ కు ఆరోగ్యశ్రీ పథకాన్ని వర్తింపజేసేందుకు పూర్తి సహకారం అందిస్తున్నారని తెలిపారు. దీని వల్ల బాధితులకు ఉచితంగా రూ.4000/‒ విలువైన మందులు, రవాణా మరియు పౌష్టికాహారం లభిస్తుందని తెలుపుతూ, కలెక్టర్ కు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బాధ్యులు డా.ఎస్.ఎల్.కాంతారావు, జి.రాజారెడ్డి, వై. సూర్యనారాయణ, డా. ఏ.ఎస్.ఆర్. చంద్ర ప్రసాద్, డా. రామకృష్ణ, న్యాయవాది మాదిరెడ్డి రమణారావు, తిప్పన సిద్దులు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు కోట దేవదానం, ఎ. జగదీష్, పల్లంటి దేశప్ప, జి.ఎస్. శంకర్రావు, బి. వెంకటరెడ్డి, డా. వై. భాను ప్రసాద్, అలీంఖాన్, బి.వి. రమణారెడ్డి, ఆది నారాయణ, న్యాయవాదులు, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు, పోలీస సిబ్బంది, మారుతి నర్సింగ్ కళాశాల విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి...)

జాబ్ మేళాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. సింగరేణి సహకారంతో నిర్వహిస్తున్న ఈ జాబ్ మేళాలో యువతీ యువకులు తమకు అందివచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ తమ ప్రాంతంలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి నిర్వహించిన ఈ జాబ్ మేళా పూర్తి స్థాయిలో విజయవంతమైందని, ఇందుకు సహకరించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, సింగరేణి సంస్థకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం సింగరేణి సంస్థ చైర్మన్, ఎండీ ఎన్.బలరామ్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి, సింగరేణి సంస్థ అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తూ సహకరిస్తున్నారని, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్వయంగా ఒడిశా రాష్ట్రానికి వచ్చి సింగరేణి సంస్థకు అక్కడ కేటాయించిన నైనీ బ్లాక్ ను ప్రారంభించడానికి ప్రత్యేక కృషి చేశారని, వారి వల్ల సింగరేణి సంస్థ ఒక జాతీయ సంస్థగా ఎదిగిందన్నారు. ఆయన ఆదేశం మేరకు సింగరేణి విస్తరించి ఉన్న 14 నియోజకవర్గాల్లో ఇటువంటి జాబ్ మేళాలు నిర్వహించడానికి సంస్థ పూర్తి సహకారం అందించబోతుందని తెలిపారు. పెద్ద ఎత్తున ఏర్పాటు చేసిన ఈ జాబ్ మేళా కార్యక్రమంలో వివిధ కంపెనీల వారు నిరుద్యోగ యువతీ యువకులను ఇంటర్వ్యూ చేసి ఉద్యోగ అవకాశాలు కల్పించారు. ముఖ్య అతిథులు ఉద్యోగ నియామక పత్రాలు అందజేశారు. వైరా పరిసర ప్రాంత నిరుద్యోగ యువతీ యువకుల ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం హైదరాబాద్ కు చెందిన సుమారు 100 కంపెనీల వారు ఇక్కడ జాబ్ మేళాలో పాల్గొన్నారు. రికార్డు స్థాయిలో సుమారు 5,800 మంది నిరుద్యోగ యువతీ యువకులు ఈ జాబ్ మేళాకు హాజరు కావడం విశేషం. సింగరేణి సహకారంతో జాబ్ మేళాకు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురామ్ రెడ్డి, కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ షాలెం రాజు పాల్గొన్నారు.

## భ ద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆలోచనలో నుంచి మరో మార్గదర్శకం: బయోచార్

(మొదటి పేజీ తరువాయి...)

ప్రయోగాత్మక ప్రదర్శనను శనివారం నిర్వహించారు. ముందుగా ఒక ఖాళీ డ్రమ్ తీసుకొని దాని కింద భాగంలో గాలి ప్రవేశించేలా రంధ్రాలు చేశారు. ఆ డ్రమ్ ను మూడు సిమెంట్ రింగుల మధ్య ఉంచి, అడుగులో ఎండిన ఆకులు వేసి మంట వెలిగించారు. పైభాగంలో ఎండిపోయిన, పనికిరాని మొక్కల భాగాలను వేసి, డ్రమ్ కి మూత పెట్టారు. రింగుల మధ్యలోనూ ఆకులు, పొట్టులు వేసి మంట పెట్టడంతో లోపల ఏర్పడే పొగ తక్కువగా ఉంటుంది. తక్కువ ఆక్సిజన్ లో కాలిన మొక్కలు బూడిదగా మారకముందే వాటిని నీటితో చల్లార్చితే, ఏర్పడిన బొగ్గును బయోచార్ అంటారని కలెక్టర్ స్వయంగా ప్రదర్శించారు.దీనిని పొడి లాగా చేసి పంటపొలాల్లో వాడితే మంచి ఫలితాలు ఇస్తాయని పేర్కొన్నారు, దీనికి పశు మూత్రం జోడించి ఉపయోగిస్తే మరింత ఫలితం



ఉంటుందని తెలిపారు. బయోచార్ అంటే ఏమిటి? కలెక్టర్ మాటల్లో... బయోచార్ అనేది పంట మిగులు, ఎండిపోయిన మొక్కలు, చెట్ల కొమ్మలు వంటి జీవ పదార్థాలను తక్కువ ఆక్సిజన్ ఉన్న పరిస్థితుల్లో కాల్చి తయారుచేసే ప్రకృతి మిత్ర పదార్థం. ఇది శాశ్వతంగా కార్బన్ నిల్వ చేస్తూ, నేల ఆరోగ్యాన్ని పెంపొందించే గుణాలు కలిగి ఉంటుంది.

### కలెక్టర్ బయోచార్ యొక్క ఉపయోగాలను ఈ విధంగా వివరించారు:

మట్టిలో జీవ పదార్థం పెంపు, నీటి నిల్వ సామర్థ్యం మెరుగుదల, ఎరువుల అవసరం తగ్గింపు, వాతావరణ మార్పుల ప్రతికూలతలను తగ్గించే శాశ్వత కార్బన్ నిల్వ, నేల స్థిరంగా ఉండేలా చేయడం వంటి ఉపయోగాలు ఉన్నాయని తెలిపారు. పంట అనంతరం మిగిలిన మొక్కల చెత్త, గ్రామ శుభ్రపరిచే పనుల్లో వెలువడే చెట్ల భాగాలు వంటి వనరులు విరివిగా లభిస్తున్నాయి. వీటిని వినియోగించి గ్రామస్థాయిలో చిన్న బయోచార్ యూనిట్లు ఏర్పాటు చేస్తే, రైతులకు ఆర్థికంగా లాభదాయకంగా ఉండటమే కాకుండా, స్వయం ఉపాధికి మార్గం సుగమమవుతుంది. ఇది ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించే ఉత్తమ మార్గంగా నిలుస్తుందని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ జిల్లాలోని ప్రజా సమస్యల పరిష్కారం చూడడమే కాకుండా మరోవైపు రైతులకు ఎన్నో విధాలుగా మేలు జరిగే ప్రయోగాలు చేయడంలో సరిలేరు నీకెవ్వరు అన్నట్లుగా తన మేధాశక్తిని ప్రదర్శించడం హర్షించదగ్గ విషయంగా చెప్పుకోవచ్చు

## భారీగా నిషేధిత గంజాయి పట్టివేత..



(మొదటి పేజీ తరువాయి...)

నిషేధిత గంజాయి 698 కేజీలు ఉన్నట్టు గుర్తించారు. పోలీసులు గంజాయిని స్వాధీన అట్టి గంజాయి ప్రభుత్వ ప్రకారం వ్యాల్యూ వేయగా 3,49,00,000 రూపాయల నిలువగల గంజాయి ఉన్నట్లు తెలిపారు. ఐచర్ వ్యానులో ఉన్న ముగ్గురు వ్యక్తులను కారులో ఉన్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టడం జరిగింది. ఇట్టి నిషేధిత గంజాయిని అమ్మిన వ్యక్తుల పైన,కొనుగోలు చేసిన వ్యక్తులు, రవాణా చేస్తున్న వ్యక్తులందరిపై కేసు నమోదు చేసి అట్టి రవాణాకు ఉపయోగించిన ఐచర్ ,కారు,5 మొబైల్ ఫోన్లను కూడా సీజ్ చేయడం జరిగినది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సీలేరు అటవీ ప్రాంతం నుండి హర్యానా రాష్ట్రం,కురుక్షేత్ర ప్రాంతానికి అక్రమంగా ఇట్టి గంజాయిని రవాణా చేస్తున్నట్లు విచారణలో తేలింది.పట్టుబడిన నిందితులందరూ కురుక్షేత్ర జిల్లాకు చెందిన ప్రిన్స్ కుమార్ ఆదేశాలతో పార్సిల్ సర్వీస్ మాటున ఇట్టి గంజాయిని రవాణా చేస్తూ పట్టుబడ్డారు.పట్టుబడిన ఆరుగురు వ్యక్తుల వివరాలు ఏ వన్. సందీప్ కుమార్ @ రింకు S/o.బల్వీర్ సింగ్, 35 ఇయర్స్, కశ్యప్, డ్రైవర్ ఆర్/ఓ.జెగ్నకేర,కురుక్షేత్ర జిల్లా,హర్యానా రాష్ట్రం. ఎటు లక్విందర్ S/o పప్పు, 21 ఇయర్స్, చిర్నర్ (హరిజన్), వృతి : ఐచెర్ క్లీనర్, R/o సప్లి గాడి (వి), కౌతాన్ జిల్లా , హర్యానా రాష్ట్రం. ఏ 3అమర్ నాధ్ కుమార్ @ అమర్ నాధ్ S/o సంశేరు సింగ్,26 ఇయర్స్,వృత్తి:ఎలక్ట్రీషియన్ R/o.కురుక్షేత్ర జిల్లా,హర్యానా రాష్ట్రం.ఏ ఫోర్ పవన్ కుమార్ S/o అశోక్ కుమార్, 34 ఇయర్స్, శర్మ, వృతి: కార్ డ్రైవర్ R/o పానిపట్ జిల్లా, హర్యానా రాష్ట్రం.ఏ ఫైవ్ రాజ్ కుమార్ @ వినోద్ S/o దిల్ రామ్, 33 ఇయర్స్,రాడ్ బెండింగ్ వర్కర్,R/o.జోగ్నకేర, కురుక్షేత్ర జిల్లా, హర్యానా రాష్ట్రం.ఏ సిక్స్ కృషన్ కుమార్ @ కాలే S/o.జిలే సింగ్, 35 ఇయర్స్, వృత్తి: కార్ డ్రైవర్ R/o.గోహన, సోనిపత్ జిల్లా, హర్యానా రాష్ట్రం.అమ్మిన వ్యక్తి వివరాలు: ఏ సెవెన్ హరి ఖారా, ఏ ఎయిట్ ప్రిన్స్ కుమార్ R/o హర్యానా రాష్ట్రం ( రిసీవర్). శనివారం పట్టుబడిన ఇద్దరు వ్యక్తులను జ్యుడిషియల్ రిమాండ్ నిమిత్తం కోర్టునకు తరలించారు. నిషేధిత గంజాయి అక్రమ రవాణాను సమర్థవంతంగా అడ్డుకుని నిందితులను చాకచక్యంగా పట్టుకున్న టేకులపల్లి సిఐ టి.సురేష్,ఎస్సై ఏ.రాజేందర్, సిసిఎస్ ఇన్స్పెక్టర్ రమాకాంత్, ఎస్సైలు ప్రవీణ్,రామారావు , సిబ్బందిని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పి రోహిత్ రాజు ఐపిఎస్ వారి ప్రత్యేకంగా అభినందించారు.

## పచ్చి రొట్ట విత్తనాలు పంపిణీ

(మొదటి పేజీ తరువాయి...)

వంటి పైర్లను పూ మొగ్గ దశ వరకు పెంచి భూమిలో కలియ దున్నడాన్ని పచ్చిరొట్ట ఎరువుగా పరిగణిస్తారు. పచ్చిరొట్ట పైరు సాగులో జీలుగ, జనుము ప్రాచుర్యంలో ఉన్నాయి. ఇవి తక్కువ సమయంలో ఎక్కువ రొట్టె పెడతాయి. భూమిలో కలియ దున్నిన తరువాత త్వరగా చివుకుతాయి. ఆకులలో ఎక్కువ నత్రజని శాతం కలిగివుంటాయి. రొట్ట ద్వారా నత్రజనిని ఎక్కువగా పొందుతాయి వారు తెలిపారు.మరలా మొక్కకు అందేలా తోడ్పడతాయి. పచ్చిరోట ఎరువులు స్థూల సేంద్రియ ఎరువులే ఇవి నేలకు సేంద్రియ పదార్ధంతో పాటు నత్రజనిని ఇస్తాయి. కానుగ వంటి చెట్ల ఆకులను లేత కొమ్మలను కోసి పొలంలో వేసి కలియ దున్నటం చేయుట వలన తగిన మోతాదులో నత్రజనిని అందజేయవచ్చు. జనుము, జీలుగ, పిల్లి పెసర, పెసర, అలసంద పచ్చిరొట్టె పైర్లగా పూతకు రావడానికి 40 నుండి 50 రోజులు పడుతుంది. వీటిని లేత పూత సమయంలో భూమిలో వేసి కలియదున్నాలి. ఈ విధంగా పచ్చిరొట్టను కలియ దున్నడం వలన భూమి సారవంతం కావడంతో పాటు పంటల దిగుబడులు కూడా అధికంగా ఉంటాయి. పర్యావరణం దెబ్బతినకుండా ఉంటుంది. రసాయనిక ఎరువుల ఖర్చు, వినియోగితలు తగ్గుతాయి. నాణ్యమైన దిగుబడులు పెరుగుతాయి అని వారు రైతులకు తెలిపారు. జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వేల్పుల బాబురావు మాట్లాడుతూపచ్చిరొట్ట పంట దిగుబడిలో ప్రధాన భూమిక పోషిస్తుంది. భూసారం పెంపులో దిట్ట. భూముల్లో రేగడి మట్టి పోసేకంటే.. నేల స్వభావానికి అనుగుణంగా పచ్చిరొట్ట ఎరువు సాయంతో సారవంతంగా మార్చుకోవచ్చని వారు రైతులకు సూచిస్తున్నారు. ఇందులో జీలుగ సాగు చక్కటి ఫలితాలు ఇస్తున్నది. నేల స్వభావాన్ని బట్టి జీలుగ సాగు చేసుకుంటే ఆపై వేసే పంటలకు అనుకూలంగా ఉంటుంది. పచ్చిరొట్ట ఎరువుల కోసం నిర్దేశించిన మొక్కలను పొలంలో కలియదున్నడం వల్ల అవి కుళ్లి మొక్కలకు సారవంతమైన భూమిని అందిస్తుంది. జీలుగ పూతదశకు రాగానే నేలలో కలియదున్నితే అత్యధిక పరిమాణాల్లో నేలకు పోషకాలు అందుతాయి అని వారు తెలిపారు. టేకులపల్లి గ్రామానికి చెందినటువంటి వెలదండి సత్య నారాయణ ఆర్ఎంపి గా జీవన సాగిస్తున్నటువంటి తాను ప్రాథమిక సహకార సంఘానికి కార్యాలయం నిర్మించుకోవడానికి తనకు ఉన్నటువంటి నాలుగు గంటల భూమిని ఎమ్మెల్యే ఆధ్వర్యంలో పత్రాలను వారికి అందించారు. వెలదండి సత్యనారాయణ ఈ గొప్ప ఆలోచన వచ్చినందుకు ఎమ్మెల్యే అభినందించారు.ఈ కార్యక్రమంలో ఏడిఏ లాల్ చంద్, ఏవో అన్నపూర్ణ, ఎమ్మార్వో పి.ముత్తయ్య, సొసైటీ చైర్మన్ లక్కినేని సురేందర్ రావు,కార్యదర్శి దీపి, కాంగ్రెస్ జిల్లా నాయకులు కోరం సురేందర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భూక్య దేవనాయక్, ఇది గణేష్, ఇస్లావత్ రెడ్డి నాయక్,గుడిపూడి కృష్ణార్జునరావ్, లక్కినేని శ్యామ్, ఉదయ్,టిడిపి మండల అధ్యక్షులు మోహన్ రావు,వెలదండి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా బాలాజీ కళ్యాణం..





**అన్నపురెడ్డిపల్లి, మే 24, ప్రజా జ్యోతి:** అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయం లో శనివారం స్వామివారి కల్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచి స్వామివారికి సుప్రభాత సేవ,అభిషేకము, అష్టోత్తరము, గోత్రనామార్చనలు, పుష్పార్చనలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు ప్రతాపురం ప్రసాదాచార్యులు శ్రీదేవి భూదేవితో వెంకటేశ్వర స్వామి వారి కల్యాణాన్ని సాంప్రదాయ రీతి లో, మంగళ వాయిద్యాలు,వేదమంత్రాలతో కళ్యాణం జరిపించారు. స్వామివారి కళ్యాణం తిలకించేందుకు చుట్టుపక్కల గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి కలయుగ దైవాన్ని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. స్వామివారి కళ్యాణం అనంతరం మహా అన్నదానాన్ని ఏర్పాటు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు మరియు గ్రామ ప్రజలు అన్నదానాన్ని స్వీకరించారు.ఆలయ మేనేజర్ పాకాల వెంకటరమణ పర్యవేక్షణలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ సిబ్బందితో అన్ని ఏర్పాట్లు చేశారు.

## పల్లెల్లో ఎన్ ఫోర్స్ మెంట్ దాడులు

- 2లీటర్లా గుడుంబా,20 కె.జి నల్లబెల్లం పట్టివేత



**టేకులపల్లి, మే24,ప్రజాజ్యోతి :** ఎన్‌ఫోర్స్‌మెంట్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు టేకులపల్లి మండలంలోని చింతలంక తండాలో తనిఖీలు నిర్వహించగా గ్రామం శివారు లో నాటుసారా తయారు చేస్తూన్న బానోత్ రమేష్, నున్నావత్ శంకర్ లను శనివారం పట్టుకున్నట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్సై సిహెచ్ . శ్రీహరి రావు తెలిపారు. వీరి వద్దనుండి రెండు లీటర్ల నాటు సారా, 30కేజీల బెల్లం, రెండు కేజీల పట్టికి,బజాజ్ ప్లాటినా బైక్ లను స్వాధీనం పరుచుకున్నారు.30 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేశారు. ఈ దాడుల్లో కరీం, బాలు, సుధీర్, వెంకటే, హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ కమిటి ఎన్నిక

- అధ్యక్ష, కార్యదర్శులుగా అంబోజి సతీష్, కుప్పాల నిరంజన్



**చర్ల, మే24, ప్రజాజ్యోతి:** బిఆర్ఎస్ పార్టీ చర్ల మండల యూత్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన యూత్ కమిటి సమావేశంలో కన్వీనర్ దొడ్డి తాతరావు కో కన్వీనర్ ఐనవోలు పవన్ కుమార్ ఆద్వర్యంలో మండల యూత్ కమిటీ అధ్యక్షుడిగా అంబోజి సతీష్, కార్యదర్శిగా కుప్పాల నిరంజన్ లను ఏకగ్రీవంగా ఎన్ను కోవడం జరిగింది. ఉపాధ్యక్షులుగా ఎన్నమూరి సృజన్, ఉబ్బ చంటి, ముత్తవరపు ఫణి కుమార్, తాటి వెంకట్రావు, సహాయ కార్యదర్శిగా కట్టం కాన్నారావు, ఆలం బ్రహ్మనాయుడు, డిజే పవన్, పాయం శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులుగా కారం బన్నీ, ఇర్ప రాజు, తూము విజయ్, సోడి హరి కృష్ణ, పోలీబోయిన శివ, మునిగేలా సాంబ, పూజారి సతీష్, కణితి గోపి, పాగా కిషోర్, తోటపల్లి సాయి, బద్ది వాసు లను ఎన్నుకున్నారు. అదేవిధంగా బీసీ సెల్ కార్యదర్శిగా కెపా గణేష్ ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు సోయం రాజారావు, మాజీ ఎంపీపీ గీద కోదండరామయ్య, మండల సీనియర్ నాయకులు సత్యనారాయణరాజు, సయ్యద్ అజీజ్, దినసరపు భాస్కరరెడ్డి, పంజా రాజు, డివిజన్ యువజన నాయకులు కాకి అనిల్, అనుబంధ సంఘాల అధ్యక్షులు కార్యదర్శులు మండల నాయకులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు ప్రారంభించిన : ఎమ్మెల్యే

- పలువురిని పరామర్శించిన ఎమ్మెల్యే కోరం





**టేకులపల్లి,మే24,ప్రజాజ్యోతి :** మండలంలోని బొమ్మనపల్లి గ్రామం నుంచి శంభులగూడెం వెళ్లే దారిలో నూతన బ్రిడ్జి ని ఎమ్మెల్యే కోరం కనకయ్య శనివారం ప్రారంభించారు. బొమ్మనపల్లి గ్రామం లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్త హరి రోడ్డు ప్రమాదంలో గాయపడిన అతని నివాసానికి వెళ్లి అదే గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న పూగాకు సైదమ్మలను పరామర్శించారు. బండి రోశయ్య, పెద్దగోని రవి గౌడ్ లా మరణ వార్త తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మండలంలోని గోలియా తండ గ్రామపంచాయతీ సామ్య వాగు పై ఎమ్మెల్యే కోరం కనకయ్య కృషి వల్ల మంజూరైనటువంటి వంతెన నిర్మాణ పనులను శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్, మండల అధ్యక్షులు భూక్య దేవనాయక్, ఇది గణేష్, ఇ. రెడ్యానాయక్, ధర్మయ్య గౌడ్, మోకాళ్ళ పోషాలు, శంకర్, దోర్నాల మోహన్ రావు, భూక్య సర్దార్, భానోత్ రవి, బోడా మంగీలాల్ నాయక్, సామినేని సాయి, నరసయ్య గ్రామస్తులు పాల్గొన్నారు.

## విద్యుత్ అంతరాయం



**పాల్వంచ(రూరల్), మే 24,ప్రజా జ్యోతి:** శనివారం నాడు పాల్వంచ పట్టణంలోని సబ్ స్టేషన్ లో అత్యవ సర మెయిన్టెనెన్స్ పనులు చేపడుతున్న దృశ్య, పాల్వంచ పట్టణంలో ఉదయం 8.00 గంటల నుండి 10.00 గంటల వరకు ఈ క్రింది ప్రాం తాల్లో విద్యుత్ సరఫరా నిలిపి వేయబడును. బస్టాండ్ ఏరియా, పా ల్వంచ మార్కెట్,బొల్లూరు గూడెం,కేఎస్పీ రోడ్డు, టీచర్స్ కాల నీ,కరకవాగు,పాత పాల్వంచ, నవభారత్,ఎర్రగుంట,అయ్యప్ప నగర్,శ్రీనివాస్ కాలనీ మొదలగున్నవి.కావున ఆయా ప్రాంతాల్లోని విద్యుత్ వినియోగదారులు సహకరించగలరని మనవి.

## ఇంకుడు గుంతల నిర్మాణం



**ఇల్లందు, మే 24, ప్రజాజ్యోతి :** మున్సిపల్ పరిధిలో గల హిందూ స్మశాన వాటికలో శనివారం ఇంకుడు గుంతల నిర్మాణాన్ని చేపట్టారు. జలశక్తి కార్యక్రమంలో భాగంగా ఇప్పటివరకు 60 ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ చింతా శ్రీకాంత్ తెలిపారు. ప్రతి ఒక్కరూ ఇంట్లో తప్పనిసరిగా ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

## పాలిసెట్ ఫలితాలలో గురుదత్తకు అత్యుత్తమ ర్యాంకులు





**ఇల్లందు, మే 24, ప్రజాజ్యోతి :** రాష్ట్ర ప్రభుత్వం శనివారం ప్రకటించిన పాలీసెట్ ఫలితాలలో ఇల్లందు శ్రీ గురుదత్త కోచింగ్ సెంటర్ విద్యార్థులు రాష్ట్ర స్థాయి ఉత్తమ ర్యాంకులు సాధించినట్లు శ్రీ గురుదత్త కోచింగ్ సెంటర్ నిర్వాహకులు పుట్టా విజయ్ కుమార్, గణిత ఉపాధ్యాయులు లక్ష్మణ్, ప్రియదర్శిని స్కూల్ కరెస్పాండెంట్ వంగపండ్ల మహేందర్ లు తెలిపారు. కోచింగ్ సెంటర్ కు చెందిన గుర్రం చరణ్ 2007ర్యాంక్, పి. కావ్యశ్రీ 2378, యం. సిద్దార్థ 2691, యం. వరుణ్ సందేశ్ 2786 ర్యాంకులు సాధించారని తెలిపారు. ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను మార్గదర్శిని విద్యాసంస్థల డైరెక్టర్లు దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, యాదగిరి రాంబాబు, అర్వపల్లి రాధాకృష్ణలు అభినందించారు.

## కమ్యూనిస్టు యోధుడు నల్లమల్ల గిరి ప్రసాద్

- ఆయన ఆశయ సాధన కోసం పోరాడుదాం



**భద్రాచలం టౌన్, మే 24 ( ప్రజాజ్యోతి) :** కమ్యూనిస్టు యోధుడు కష్టజీవుల మనిషి నల్లమల్ల గిరిప్రసాద్ అని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రావులపల్లి రవికుమార్ అన్నారు. స్థానిక సిపిఐ కార్యాలయంలో నల్లమలగిరి ప్రసాద్ 29వ వర్ధంతి సీనియర్ నాయకులు వాతాడి దుర్గా రావు అధ్యక్షతన శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నమ్మిన సిద్ధాంతం కోసం కడదాకా పోరాడిన ఆయన పేద ప్రజల కష్టాలను చూసి చలించి ఉన్నత విద్యను సైతం పక్కనపెట్టి ఎర్ర జెండాను భుజాన ఎత్తుకున్నారని చెప్పారు. సాధారణ కమ్యూనిస్టుగా మొదలైన ఆయన ప్రస్థానం అగ్ర స్థానానికి చేరుకుందన్నారు. తెలంగాణ సాయుధ పోరాట దళ కమాండర్ గా, రాజ్యసభ సభ్యుడిగా, జాతీయ ఉప ప్రధాన కార్యదర్శిగా పనిచేశారన్నారు. భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం కంకణం కట్టుకున్న ఆయన పాల్వంచ ప్రాంతంలో వేలాది ఎకరాల భూములను గిరిజనులకు పంపిణీ చేశారు. ఖమ్మం శాసనసభ సభ్యునిగా ఎన్నికైన ఆయన తన హయాంలో ప్రజలకు ఎనలేని సేవలు చేశారు. సిపిఐ ఖమ్మం జిల్లా కార్యదర్శిగా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శిగా, జాతీయ ఉప ప్రధాన కార్యదర్శిగా పలు హోదాల్లో పనిచేసిన ఆయన అనునిత్యం ప్రజలకు సేవ చేసేందుకు పరితపించేవారు. నేటితరం యువత ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ నాయుడు, ఏపూరి వెంకటేశ్వరరావు, మీసాల భాస్కరరావు, మా రెడ్డి శివాజీ, మహేష్, సీతా రామరాజు,కంభం మెట్టు శ్రీనివాస్, రామారావు, వెంకన్న, శివ, సాయి శివ, కుమారి, చంటి తదితరులు పాల్గొన్నారు.

## ఏరియా సేఫ్టీ ఆఫీసర్ గా జాకిర్ హుస్సేన్

**ఇల్లందు, మే 24, ప్రజాజ్యోతి:** ఇల్లందు ఏరియా సేఫ్టీ ఆఫీసర్ గా భూపాలపల్లి కెటికె 5 ఇంక్లైన్ గనిలో డివై జియంగా విధులు నిర్వహిస్తున్న జాకిర్ హుస్సేన్ ను శనివారం సింగరేణి యాజమాన్యం బదిలీ చేసింది. అదేవిదంగా ఇల్లందు ఏరియా సేఫ్టీ ఆఫీసర్ గా పని చేస్తున్న డి. రామస్వామిని ఇల్లందు ఏరియా ఎస్ఓటూ జియంగా నియమించింది. అదేవిదంగా కెహెచ్ ఆర్ఏ ఓసి బెల్లంపల్లి ఏరియాలో అడిషనల్ మేనేజర్ గా పని చేస్తున్న ఎస్. సునీల్ ను కెఓసి కి బదిలీ చేశారు. బదిలీ అయిన అధికారులు ఇల్లందు ఏరియా జియంకు రిపోర్ట్ చేయాలని ఉత్తర్వులు పేర్కొంది.

## ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట



**బూర్గంపహాడ్,మే24(ప్రజా జ్యోతి) :** ఇసుక అక్రమ రవాణాకు రెవెన్యూ అధికారులు చెక్ పెట్టారు.బూర్గంపాడు మండలంలోని సారపాక బ్రిడ్జి, గొమ్మూరు ర్యాంపు ప్రాంతంలో గోదావరి నది నుంచి అక్రమంగా ఇసుక రవాణా జరుపుతున్న నేపథ్యంలో రెవెన్యూ అధికారులు శనివారం జేసీబి తో కందకాలు తవ్వించారు.కందకాలు పూడ్చి అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ నరసింహారావు,రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## జీవో నెంబర్ 3 ని పునరుద్ధరణ చేయాలి



**టేకులపల్లి,మే24,ప్రజాజ్యోతి:** తెలంగాణ రాష్ట్రంలోని ఏజెన్సీ ప్రాంతంలో విద్యా ఉద్యోగ, ప్రమోషన్లో 100% రిజర్వేషన్ ఆదివాసీ విద్యార్థి, ఉపాధ్యాయలకు కేటాయించి న్యాయం చేయాలనిఅని అన్నారు. అందుకే జీవో నెంబర్ 3 ని పూర్తి స్థాయిలో పునరుద్ధరణ లేదా ఆ స్థానంలో కొత్త చట్టం తేవాలని రాష్ట్రప్రభుత్వాన్ని టీఎస్ ఏటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మోకాళ్ళ శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. వృత్యంతర ఉపాధ్యాయ శిక్షణ తరగతులు ఇల్లందు, గుండాల, ఆళ్లపల్లి, సులానగర్,టేకులపల్లి కేంద్రాలను ఈ టీఎస్ ఏటీఎఫ్ బృందం సందర్శించి ఉపాధ్యాయలను ఉద్దేశించి ఆదివాసీ ఉపాధ్యాయ సమస్యల పరిస్కారం కొరకు,ఆదివాసి విధానాన్ని రద్దు,జాతి సమస్యల పరిస్కారంలో ముందుకు రావాలని భద్రాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి చాపల రమేష్‌బాబు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రకార్యదర్శి కుంజ క్రిష్ణ, జిల్లాకార్యవర్గం పూనెం బాలరాజు,ఊకె కృష్ణ,పాయం రమేష్,కుంజ శిరీష, ఎల్లందు భాద్యులు కోడెం కృష్ణయ్య, తోలేం ఈశ్వర్, అరేం రవి కుమార్,ఊకె పగడయ్య,స్వరూప, ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి రామయ్యకు స్వర్ణ తులసి పూజలు



**భద్రాచలం కల్చరల్ , మే 24(ప్రజాజ్యోతి ) :** శ్రీసీతారామచంద్ర స్వామి దేవస్థానంలో స్వామివారి ఉత్సవమూర్తులకు అర్చకులు శనివారం స్వర్ణతులసి పూజలు నిర్వహించారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి సుప్రభాతం పలికి ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్యబలిహ రణం తదితర నిత్యపూజలు చేశారు. అనంతరం స్వామివారి నిత్యకల్యాణమూర్తులను బేడా మండపానికి తీఉసకువచ్చి నిత్యకల్యాణం నిర్వ హించారు. కల్యాణంలో పాల్గొన్న దాతలకు ప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు.

# ముగిసిన ఉచిత వేసవి క్రీడ శిక్షణా శిబిరం





**ఇల్లందు, మే 24, ప్రజాజ్యోతి:** సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా 24 ఏరియా రన్స్ అండ్ గోల్స్ స్టేడియంలో సింగరేణి కార్మికుల పిల్లలకు వర్క్స్ పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోషియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వేసవి క్రీడ శిక్షణ శిబిరం శనివారం ముగిసింది. ఈ సందర్భంగా జియం వీసం. కృష్ణయ్య మాట్లాడుతూ క్రీడలు పిల్లలకు శారీరకంగా, మానసికంగా ఎంతో దోహద పడతాయని, పిల్లలు చిన్నతనం నుంచే క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకోవాలన్నారు. వేసవి సెలవుల్లో సెల్ ఫోన్లు, వాట్సప్ లతో కాలయాపన చేయకుండా క్రీడలపై దృష్టి పెట్టాలని, ఆటలపై ఆసక్తి పెంచుకొని ఎంతో మంది తమలోని ప్రతిభను కనపరచి ఉన్నత శిఖరాలను అందుకున్నవారిని స్ఫూర్తిgaa తీసుకోని ఎదగాలని కోరారు. క్రీడలలో గెలుపు ఓటమిని సమాంతరంగా భావించడం అలవాటు చేసుకున్నవారు నిజజీవితంలో వచ్చే కష్టాలు, సుఖాల ద్వారా వచ్చే భయాన్ని జయించడం అలవాటు అవుతుందన్నారు. ఈ వయసులోనే కష్టపడి సాధన చేస్తే క్రీడలలో మంచి నైపుణ్యం సాధించగలరని పేర్కొన్నారు. వేసవిలో కాలాన్ని వృధాగా చేయకుండా సింగరేణి సంస్థ ప్రతి సంవత్సరం సింగరేణియుల పిల్లలకు క్రీడ శిక్షణ శిబిరాన్ని నిర్వహిస్తుందన్నారు. నెల రోజుల పాటు నిర్వహించిన వాలీ బాల్, ఫుట్ బాల్ ఆటలలో శిక్షణను సద్వినియోగం చేసుకున్న పిల్లలను అబినందించారు. చదువుతోపాటు ప్రతి రోజు కొంత సమయం క్రీడలకు ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిజియం (పర్సనల్) జీవి. మోహనరావు, ఏరియా సెక్యూరిటీ అధికారి అంజిరెడ్డి, స్పోర్ట్స్ సెక్రటరీ కె. సాయి స్వరూప్, గుర్తింపు సంఘ బ్రాంచ్ సెక్రటరీ యండి. నజీర్ అహ్మద్, ప్రాతినిధ్య సంఘ నేత యాదగిరి, స్పోర్ట్స్ కో-ఆర్డినేటర్ రమేష్ సింగ్, ఫుట్ బాల్ కోచ్ రాకేష్, బాస్కెట్ బాల్ కోచ్ సుమిత్, సేవా సమతి కో-ఆర్డినేటర్ బి. సాంబయ్య ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ నల్లమల గిరి ప్రసాద్ కి విప్లవ జోహార్లు



**టేకుల ప ల్లి, మే2 4 , ప్రజాజ్యోతి:** తెలంగాణ సాయుధ రైతంగా పోరాటయోధుడు సిపిఐ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి, జాతీయ మాజీ ఉప కార్యదర్శి. మాజీ రాజ్యసభ సభ్యుడు కామ్రేడ్ నల్లమల గిరి ప్రసాద్ 29వ వర్ధంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. సిపిఐ జిల్లా నాయకులు గుగులోత్. రామ్ చందర్ పాల్గొని మాట్లాడుతూ నల్లమల గిరి ప్రసాద్ ఆశయ సాధనకై కృషి చేయాలని 29వ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం కోసం తెలంగాణ సాయుధ పోరాటంలో లక్షలాదిమందికి నీరు పేదలకు భూపోరాటంలో భూమిని పంచిన మహానీయుడని ఆయన పోరాట స్ఫూర్తితో ఉద్యమించాలని పిలుపునిచ్చారు. గిరి ప్రసాద్ తన చివరి శ్వాస వరకు పేదల సంక్షేమం కోసం నిరంతరం ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తూ పాలకవర్గాలపై అనేక ప్రజా పోరాటాలు నిర్వహించారు. వారి ఆశయాల సాధనకై ఉద్యమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు ఎజ్జు భాస్కర్ ,గూగులోత్ శ్రీను, వాసం భద్రయ్య ,ఐతే శ్రీరాములు,బానోత్ వీరన్న, ఇస్లావత్ రవీందర్,తేజావత్ మధు,సతీష్,కన్నయ్య నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పది ఫలితాల్లో మండల స్థాయి ప్రథమ స్థానం సాధించిన విద్యార్థినికి సన్మానం



**టేకులపల్లి, మే24,ప్రజాజ్యోతి :** మండలంలోని జడ్పీఎచ్ఎస్ సులానగర్లో శిక్షణ సెంటర్ లో అన్ని ఉపాధ్యాయ సంఘాల ఎం ఇ ఓ అజ్మీరా జగన్ ఆధ్వర్యంలో2025 పదవ తరగతి ఫలితాలలో మండల స్థాయిలో మొదటి ర్యాంక్ సాధించిన ప్రభుత్వ ఉన్నత పాఠశాల టేకులపల్లి విద్యార్థిని వాంకుడోత్ శ్రీ హరిణి పవార్ డాక్టర్ ఆఫ్ పార్వతీ హథీరామ్ నాయక్ బొమ్మనపల్లి గ్రామం టేకులపల్లి మండలం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కి ట్రైనింగ్ సెంటర్ లోని ఉపాధ్యాయులు ఘనంగా విద్యార్థికి శాలువా కప్పి సన్మానించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏంఈఓ అజ్మీరా జగన్ టేకులపల్లి ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు ,టి జి టి టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్, ఉపాధ్యాయ సంఘాల నాయకులు రమేష్ బాబు ,విజయ నిర్మల ,పూనం సారయ్య,ధరవత్ హరి నాయక్ ,మోతీలాల్ నాయక్, బన్సిలాల్,రామరాజు,రాంజీ, విష్ణు ప్రియ రాథోడ్,రాధ, సుజాత, హరిప్రియ,పార్వతీ, మాన్సింగ్,రాంకిషన్,ఉగేందర్, సురేష్,నరేష్,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# 262 మంది లబ్ధిదారులకు హక్కు పత్రాలు పంపిణి





**ములకలపల్లి, మే 24, ప్రజాజ్యోతి:** ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకం క్రింద తిమ్మపేట, పొగళ్లపల్లి, చౌతిగూడెం, మూకమామిడి, జగన్నాథపురం, సీతాయిగూడెం, కమలాపురం, గ్రామపంచాయితీ లలో మంజూరు చేసిన 262 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల హక్కు పత్రాలను శనివారం ఎంపిడిఓ గద్దె రేవతి, ఇందిరమ్మ కమి టీ సభ్యులు మరియు స్థానిక నాయ కులతో కలిసి లబ్ధిదారులకు అందజే శారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ ఇళ్ల నిర్మాణం ప్రభుత్వం నిర్ణయిం చిన కొలతలు మరియు నిబంధనల ప్రకారమే చేయాలన్నారు. ముగ్గుపోసే దశ నుండి పూర్తి నిర్మాణం వరకు అధికారులు పర్యవేక్షిస్తారని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించినచో, సాంకే తిక సమస్యల వలన బిల్లు నిలిచిపోయే ప్రమాదం ఉందన్నారు. ప్రజాపాలన గ్రామసభల ద్వారా దరఖాస్తు చేసుకు న్న అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ఇళ్లు మంజూరు అవుతాయన్నారు. మొదటి విడతలో కొంతమందికి మంజూరు చేయడం జరిగింది. లిస్ట్ లో ఉన్న ప్రతి ఒక్కరికి విడతల వారీగా ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు అవుతాయని తెలిపా రు. ఈ సందర్భంగా అధికారులు మరి యు నాయకులు హక్కుపత్రాలు అం దుకున్న లబ్ధిదారులకు శుభాకాం క్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దమ్మ పేట మార్కెట్ కమిటీ ఉపాధ్య క్షుడు కణితి సత్యనారాయణ, ఆయా పంచా యితీ ల ప్రత్యేక అధికారులు, కార్యద ర్శులు, ఇందిరమ్మ కమిటీ సభ్యు లు, మాజీ జెడ్పిటిసి బత్తుల అంజి, కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు తాండ్ర ప్రభాకరరావు, నాయకులు కారం సుదీర్, కొప్పుల రాంబాబు, పిడి యాల బుజ్జిబా బు, కోరంపల్లి చెన్నా రవు, శనగపాటి రవి, సురభి రాజేష్, గుంట్రూ సాయి, మిరియాల అవినాష్, కౌలూరి ప్రసాద్, మడకం శ్రీను మొదలైన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ముర్రేడు వాగులో యంత్రాలతో...

# ఇసుకను తోడేస్తున్న గుత్తేదారు

**తోగ్గూడెం చెక్ డ్యాం మాటున అక్రమ ఇసుక దందా**

- **అర్ధరాత్రుల్లో ప్రతి రోజూ పదుల సంఖ్యలో లారీలకు రవాణా చేస్తూ లక్షల్లో సంపాదన**
- **భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**



**పాల్వంచ(రూరల్), మే 24, ప్రజా జ్యోతి:** పాల్వంచ మండలం, తోగ్గూడెం సమీపంలోని భోజ్యతండా వద్ద ముర్రేడు వాగులో నిర్మిస్తున్న చెక్ డ్యాం పనులపై తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కోట్ల రూ పాయల ప్రజాధనంతో నిర్మిస్తున్న ఈ చెక్ డ్యాం నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించడం లేదని స్థానికులు చెబుతున్నారు.గోదావరి ఇసుక వాడాల్సి ఉండగా,గుత్తేదారు ముర్రేడు వాగులోని ఇసుకనే వాడుతున్నాడని ఆరోపణలున్నాయి.దీనికి తోడు, గుత్తేదారు చెక్ డ్యాం నిర్మాణాన్ని అడ్డుపెట్టుకుని అక్రమ ఇసుక దందాకు పాల్పడుతున్నాడని స్థానికులు మండిపడుతున్నారు. ముర్రేడు వాగులోనే యంత్రా లను పెట్టి ఇసుకను అక్రమంగా తవ్వేస్తూ, అర్ధరాత్రుల్లో లారీలకు అమ్ముకుంటూ లక్షల్లో సొమ్ము చేసుకుంటున్నాడని ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఈ అక్ర మ దందా ప్రతిరోజు అర్ధరాత్రి సమయాల్లో యథేచ్ఛ గా కొనసాగుతున్నా, రెవెన్యూ, పోలీస్, మైనింగ్, ఇరి గేషన్ అధికారులు పట్టించుకోవడం లేదని స్థాని కులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారుల కనుసందాల్లోనే ఈ దందా జరుగుతుందని, కాసులకు కక్కుర్తిపడి అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు బలంగా చెబుతున్నారు. ఇదే అదునుగా భావించిన గుత్తేదారు ఖమ్మం, పాల్వంచ ప్రాంతాల లారీలకు కూడా అక్రమంగా ఇసుకను ఎగుమతి చేస్తూ రోజుకు లక్షల్లో సంపాదిస్తున్నాడని తెలుస్తోంది. గతంలో నాగారం వద్ద నిర్మించిన చెక్ డ్యాం వద్ద కూడా ఇదే తరహాలో కాంట్రాక్టర్ అక్రమ ఇసుక దందాకు పాల్పడి, అక్కడి ఇసుకనే డ్యామ్ నిర్మాణానికి వాడటంతో ఒక్క వర్షానికే ఆ చెక్ డ్యాం పూర్తిగా ధ్వంసమైందని స్థానికులు గుర్తు చేస్తున్నారు.

ప్రస్తుతం తోగ్గూడెం వద్ద కూడా అదే పరి స్థితి కొనసాగుతున్నప్పటికీ, అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న తీరు పలు విమర్శలకు తావిస్తోం ది..కొత్తగూడెం నియోజకవర్గంలో సుజాతనగర్ వద్ద నిర్మిస్తున్న చెక్ డ్యాం, అలాగే పాల్వంచ రెడ్డిగూ డెం వద్ద నిర్మాణం చేపడుతున్న హై లెవెల్ బ్రిడ్జ్ కోసం అక్రమంగా తోగ్గూడెం ఇసుకను వాడుతున్నారనే ఆరోపణలున్నాయి. నిర్మాణంలో కనీసం నాణ్యతా ప్రమాణాలు పాటించడం లేదని, గోదావరి ఇసుకను వాడాల్సి ఉండగా గుత్తేదారులు మొర్రేడువాగులోని ఇసుకను వాడుతున్నారని స్థానికులు పేర్కొంటున్నా రు.ఈ అక్రమ ఇసుక దందాను అరికట్టడానికి అధికా రులు అక్కడ వాడుతున్న ఇసుకను తనిఖీ చేయాలని స్థానికులు కోరుతున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో అక్రమ ఇసుక తవ్వకాలు, రవాణా ఒక ప్రధాన సమస్యగా ఉన్నట్లు గత నివేదికలు సూచిస్తున్నా యి.ఈ విషయమై అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.





## గ్రామీణ వైద్యుడు అశోక్ ను పరామర్శించిన తాటి



**ములకలపల్లి, మే 24, ప్రజాజ్యోతి:** ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న తిమ్మంపేట గ్రామానికి చెందిన గ్రామీణ వైద్యుడు అశోక్( సాయిలు )ను శనివారం అశ్వారావుపేట, బూర్గంపాడు నియోజకవర్గాల మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర మాజీ ట్రైకార్ చైర్మన్ తాటి వెంకటేశ్వర్లు ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వైద్య ఖర్చుల నిమిత్తం 5000 రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బైటి రాజేష్, గ్రామీణ వైద్యులు బండి కొమురయ్య, బుగ్గా విశ్వాస్, సుబ్రహ్మణ్యం, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్తుఘాతంతో బాలుడు మృతి



**ములకలపల్లి, మే 24, ప్రజాజ్యోతి:** విద్యుత్తుఘతంతో బాలుడు మృతి చెందిన సంఘటన శనివారం మండలంలో చోటు చేసుకుంది. స్థానికులు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని వీకే రామవరం గ్రామానికి చెందిన కోర్స అరవింద్ (13) రోజు మాదిరిగానే శనివారం సాయంత్రం స్నానం ఆచరించిన అనంతరం ఇంట్లో దుస్తువులు ఆరేసుందుకు ఏర్పాటు చేసిన ఇనుపతీగ పై దుస్తులను అరేస్తున్న సమయంలో ఆ తిగకు విద్యుత్ సరఫరా అవడంతో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి మరణించాడు. మృతునికి తల్లి పద్మ, తమ్ముడు ఉన్నారు. అరవింద్ తండ్రి చిన్న వయసులోనే మరణించడంతో తల్లి పద్మ అన్ని తానై ఆ కుటుంబాన్ని పోషించుకుంటు వచ్చింది. కొడుకు చేతికి వచ్చే సమయంలో ఇలా జరిగిందని తల్లి రోదిస్తున్న తీరు చూపురులను కంటతడి పెట్టించింది. మృతుడి తల్లి పిర్యాదు మేరకు స్థానిక ఎస్సై కిన్నెర రాజాశేఖర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- **షి టీం ఎస్సై రమాదేవి**

**ములకలపల్లి, మే 24, ప్రజాజ్యోతి:** ప్రతి ఒక్కరూ సైబర్ నెరలపై అప్రమత్తంగా ఉండాలని షి టీం ఎస్సై రమాదేవి సూచించారు. శనివారం మండల కేంద్రంలోని కెజిబివి పాఠశాల లో జరిగిన ఉపాధ్యాయుల వృత్తాంతర శిక్షణ కార్యక్రమానికి హాజరై ఉపాధ్యాయులకు సైబర్ నేరాల పై అవగాహన కల్పించారు. అజ్ఞాత వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, ఈమెయిల్ కు స్పందించకూడదని సూచించారు. అపరిచిత వ్యక్తులతో వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, క్రెడిట్, డెబిట్ కార్డు వివరాలు, ఓటిపి లు పంచుకోవద్దన్నారు. డిజిటల్ అరెస్ట్ అని భయపెట్టి బ్యాంకు ఖాతాల నుంచి డబ్బులు ప్రమాదం ఉందని అలాంటి వారి మాటలు నమ్మి మోసపోవద్దని అన్నారు. సైబర్ నేరాలకు గురి అయినా, ఏమైనా అనుమానం వస్తే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి కాల్ చేసి పిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై కిన్నెర రాజశేఖర్, ఎంఇఓ సత్యనారాయణ, అర్పిలు, సీఆర్పీలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



